హైలెవల్ బ్రిడ్జి పూర్తి చేయండి

- బీఆర్ఎస్ హయాంలోనే నిధులు మంజూరు
- పనులు మధ్యలోనే ఆపేయడంలో ఆంతర్యమేమిటి?
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవయ్య

కోనరావుపేట, జనవరి 19: మండలంలోని కొండాపూర్-వెంకట్రావుపేట గ్రామాల మధ్యలోని వాగులో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టరు మధ్యలోనే పనులు ఆపేయడంలో ఆంతర్యమేమిటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం ఏంటని మండిపడ్డారు. వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన ఇప్పటి వరకు బ్రిడ్జి పనులు ఎందుకు నిలిచాయో పట్టించుకోకపోవడం సరికాదన్నారు. అలాగే మండలంలోని మూలవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ₹52కోట్లు 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయగా, టెండర్ ప్రక్రియ జరిగిన తర్వాత 457జీ వోను రద్దు చేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు నిధులు రద్దు చేసి ఏ అభివృద్ధి పనులకు మళ్లించారో చెప్పలేదన్నారు. అభివృద్ధి చేస్తున్నామని చెప్పడమే తప్ప.. ఎక్కడ పనులు జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి.. ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విర్యాల ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుడి ప్రతిభ

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుడు అంజయ్య

చందుర్తి, జనవరి 19: మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడి కాల అంజయ్య జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో నిర్వహించిన ఎన్ఈపీ 2020 ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి మన రాష్ట్రం తరపున పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షణకు రాష్ట్రం నుంచి ఆరుగురు ఉపాధ్యాయులకు అవకాశం లభించగా, అందులో అంజయ్యకు చోటు లభించింది. ఉదయపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్టీ)లో శిక్షణలో భాగంగా, నూతన జాతీయ విద్యా విధానం లక్ష్యాలు, అమలు తీరుపై నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. అంజయ్య వీడియో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో రాష్ట్ర భౌగోళిక స్వరూపం, రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు, రాష్ట్ర ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలప్రాముఖ్యతపై వివరించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంజయ్యకు సీసీ ఆర్టీ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంజయ్య సేవలను గుర్తించిన వోడాఫోన్, ఐడియా ఫౌండేషన్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆయన సేవలను ప్రోత్సహించేందుకు రూ.25వేల స్కాలర్‌షిప్‌ను ఈ ఏడాదికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అంజయ్యను అధికారులు, ప్రజాప్రతినిధులు, టీచర్లు అభినందించారు.

త్రిశూల్ దీక్ష

సిరిసిల్ల టౌన్, జనవరి 19: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో త్రిశూల్ దీక్ష, శౌర్యాయుత కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి భానుప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇక్కడ చేపూరి అశోక్, బండారి సంతోష్, గౌతమ్, లింగమూర్తిగౌడ్, తదితరులు ఉన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

గంభీరావుపేట, జనవరి 19: రాజేశ్వర్‌రావునగర్‌లో స్వాతంత్ర్య సమర యోధుడు ఒడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ఒడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. ఓబన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు పిట్ల బాబు, నర్సయ్య, లక్ష్మణ్, వెంకటి, చెల్ల నర్సయ్య, ఎర్రయ్య, శ్రీను, వెంకటేశ్, వెంకటనర్సు, మైసయ్య, నాగయ్య, లింగం, నర్సింహులు, రాములు, నారాయణ, తదితరులు ఉన్నారు.

మాజీ ఉప సర్పంచ్ మృతి

కోనరావుపేట, జనవరి 19: కనగర్తి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సింగం నారాయణ(71) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొంత కాలంగా కోమాలోకి వెళ్లి, దవాఖానలో ఉండగా చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో మృతి చెందారు. కాగా, నారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. నారాయణ 15ఏండ్ల క్రితం ఉప సర్పంచ్‌గా గ్రామానికి సేవలందించారు.

బావిలో పడి మహిళ మృతి

ఎల్లారెడ్డిపేట, జనవరి 19: కుటుంబ సభ్యులను బెదిరిద్దామనుకుని బావి దగ్గరకు వెళ్లిన క్రమంలో కాలుజారి అందులో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన శనివారం రాత్రి గొల్లపల్లిలో చోటుచేసుకున్నది. స్థానికులు వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన వేముల నర్సవ్వ (45) చిన్నచిన్న గొడవలు జరుగుంటే తరచూ తాను చనిపోతానని బెదిరిస్తూ ఉండేది. అలాగే శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో చిన్నపాటి గొడవ జరుగగా, గొల్లపల్లిలోని కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. ఇదే సమయంలో కాలుజారి అందులో బావిలో పడిపోయింది. ఎంతసేపటికీ రాకపోయే సరికి బావి వద్దకు వెళ్లి చూడగా నర్సవ్వ మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు జరిగిన ఘటనపై వివరాలు తీసుకున్నారు. నర్సవ్వకు భర్త రాజలింగం, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నది.

ఆర్థిక సాయం

రుద్రంగి, జనవరి19: సర్పంచ్ తండాకు చెందిన భూక్యా ప్రవీణ్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబానికి సేవాలాల్ సోషల్ సర్వీస్, గోర్ సమాజ్ మిత్రులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ప్రవీణ్ ఇద్దరు పిల్లలపై రూ.50వేలు పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి, బాండ్‌ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ముస్తాబాద్, జనవరి 19: పోతుగల్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల రాజనర్సయ్య కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్‌రావు ₹10వేలు అందించారు. బాధిత కుటుంబానికి దాతలు సాయం చేయాలని ఆయన కోరారు.

సహకారం అందించాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి19: వేల డప్పులు.. లక్ష గొంతుల ఉద్యమానికి మాదిగ సోదరులంతా సహకరించాలని ఎమ్మార్పీస్ నాయకులు కోరారు. ఆదివారం గొల్లపల్లిలోని అంబేద్కర్ కాలనీలో డప్పు కళాకారులు పాటల ద్వారా ఉద్యమంపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎమ్మార్పీస్ నాయకులు కానాపురం లక్ష్మణ్, రమేశ్, సామ్యేల్, తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మహమ్మద్ అంజద్ పాషా,S/o. ఉస్మాన్, మరియు మొహమ్మద్ అసద్ S/o. ఉస్మాన్ R/o. న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన రేకుల ఇల్లు H.No. 10-1-66/1, మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 112.99 చ.గజాలు, న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-01-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

కోనరావుపేట: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి

వేములవాడ: రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అలసత్వం వద్దు.. అప్రమత్తతే ముద్దు

- విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్
- రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో బైక్ ర్యాలీలు

రాజన్న సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 19 (నమస్తే తెలంగాణ): వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు అలసత్వం వహించకుండా.. అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా, కొత్త చెరువు, చంద్రంపేట మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వాహనదారులు చిన్నచిన్న తప్పిదాల కారణంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని సూచించారు. ఏ మాత్రం అలసత్వం వహించినా.. జరిగే రోడ్డు ప్రమాదాల ద్వారా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, విధిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ర్యాలీలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణ, వరప్రసాద్, ఆర్ఐ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కోనరావుపేట, జనవరి 19: రోడ్డు నియమ నిబంధనలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కోనరావుపేటలో వాహనదారులకు బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇక్కడ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ రాహుల్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ, జనవరి 19: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తిప్పాపూర్ నుంచి పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ పట్టణ సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు రమేశ్, ప్రేమానందం, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

ముస్తాబాద్, జనవరి 19: మండల కేంద్రంలో ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్లు ధరించి, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, జనవరి 19: మండల కేంద్రంలో ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ సిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించి బైక్‌పై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 19: వట్టెంల, ఫాజుల్‌నగర్‌లో ట్రాఫిక్ నిబంధనలపై వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆదివారం అవగాహన కల్పించి, బైక్ ర్యాలీ తీశారు. ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడుపవద్దన్నారు. అనంతరం వట్టెంల నుంచి ఫాజుల్‌నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ ఎస్ఐ మారుతి, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

రుద్రంగి, జనవరి 19: మండల కేంద్రంలో ఇందిరాచౌక్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎస్ఐ అశోక్ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని సూచించారు. ఇక్కడ నాయకులు ఎర్రం గంగనర్సయ్య, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, లింగం, శ్రీనివాస్, గంగాధర్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

బోయినపల్లి, జనవరి 19: ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాల ర్యాలీని ప్రారంభించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.

ముస్తాబాద్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వేములవాడ రూరల్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

సిరిసిల్ల టౌన్: స్వర్ణోత్సవ సంబురాల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ముస్తాబాద్, జనవరి 19: గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు (1989-1990 లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆదివారం గూడెంలోని మహేశ్వరి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 34ఏండ్ల తర్వాత పాఠశాలలో కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. రోజంతా సందడిగా గడిపి, చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో బైరినేని వెంకటేశ్వరరావు బండ నాంపల్లి, కొమిరిశెట్టి తిరుపతి, ఉమాపతిరావు, ప్రవీణ్, దేవేందర్, లక్ష్మణ్, మార్వా డి గంగారం, కే పద్మ, ఎస్ పద్మ, తిరుపతి పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 19: వేములవాడ మండలం రుద్రవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల (2001-02లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 22ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో వారంతా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు భాస్కర్, చొక్కయ్య, నారాయణరెడ్డి, శ్రీధర్, ఉమాదేవి, దేవయ్యను సత్కరించారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు రామిడి మంగ, చిట్టిరెడ్డి కళ్యాణి, అడెపు వాణి, ఉగిలే సుజాత, అమరగొండ కిషన్, మెండే పరశురాం, బొల్లు తిరుపతి, డాక్టర్ శ్రీధర్, ఆంజనేయులు, అశోక్, నరేశ్, సమ్మయ్య, మస్తాన్, రాజశ్రీను, పద్మ, కవిత, రాజు ఉన్నారు.

స్వర్ణోత్సవ సంబురం

సిరిసిల్ల టౌన్, జనవరి 19: యాభై ఏండ్ల క్రితం కలిసి చదువుతున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని లహర కల్యాణ మండపంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1974-75లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళన స్వర్ణోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుని సందడిగా గడిపారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

కాపులు రాజకీయంగా ఎదగాలి

సమావేశంలో అభివాదం చేస్తున్న కాపు సంఘం నాయకులు

వేములవాడ, జనవరి 19: మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య సూచించారు. ఆదివారం వేములవాడలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు మున్నూరుకాపు సంఘ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఉత్తర తెలంగాణ పరిధిలోని జిల్లాలకు చెందిన కార్యకలాపాల నిర్వహణకు ఉపయుక్తంగా ఉంటుందన్న ఉద్దేశంతో వేములవాడలో సంఘం కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ₹3వేల కోట్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుకోవాలని సూచించారు. ఇక్కడ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రజిత, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నాకర్, రాష్ట్ర యువత కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, రాజారాం, వాసుదేవుల వెంకటనర్సయ్య, మలుక రామస్వామి, ఆర్టీసీ కృష్ణ, నాయక మల్లయ్య, గోత రాజేందర్, చిన్నారెడ్డి, ఆకుల శ్రీనివాస్, నీలం నరసింహులు, గంగన్న, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, బీసీ సాధికారిక నేతలు నరేందర్, బాలయ్య ఉన్నారు.

సంఘాలు- కార్యవర్గాలు

సిరిసిల్ల టౌన్, జనవరి 19: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు మేకల పరశురాం తెలిపారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా పెద్దోళ్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా బోయిన బాబు, కార్యదర్శిగా కోరె దేవదానం, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నేతట్ల అనిల్‌ను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు రెడ్డవేని పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 19: మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా విక్కుర్తి నారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వంగ దేవయ్య, కోశాధికారిగా సుధగోని నరేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా విక్కుర్తి అశయ్య, డైరెక్టర్లుగా నాగుల లచ్చయ్య, జొంగోని చంద్రయ్య, విక్కుర్తి బాబు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని గౌడ సంఘం నాయకులు అభినందించి, సత్కరించారు.

కోతి దాడిలో మహిళకు గాయాలు

కోనరావుపేట, జనవరి 19: కనగర్తి గ్రామానికి చెందిన మదాం జీవిత ఆదివారం ఇంటి ఆవరణలో పని చేస్తుండగా, ఒక్కసారిగా కోతి దాడి చేయడంతో గాయపడింది. స్థానికులు వెంటనే కోనరావుపేటలోని దవాఖానకు తరలించారు. అధికారులు స్పందించి కోతుల బారి నుంచి తమను రక్షించాలని వారు వేడుకుంటున్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

రుద్రంగి, జనవరి 19: మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్ననాటి స్నేహితులు (1987-88లో ఎస్సెస్సీ బ్యాచ్) సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

వృద్ధురాలికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 19: వంట చేసే క్రమంలో చీర కొంగుకు మంటలు అంటుకుని ఓ వృద్ధురాలికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి పద్మ(82) గ్యాస్ స్టవ్‌పై వంట పాత్రను చీర కొంగుతో దింపే క్రమంలో మంటలు అంటుకున్నాయి. ఇరుగు పొరుగు వారు మంటలను ఆర్పివేసి, బాధితురాలిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

ఇల్లంతకుంట, జనవరి 19: మండల కేంద్రంలో ప్రెస్, పోలీసుల మధ్య ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేస్తూ, వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఇక్కడ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, విలేకరులు, సిబ్బంది ఉన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్

భూతగాదాలో తల్లీకొడుకులపై దాడి

ఎల్లారెడ్డిపేట, జనవరి 19: బండలింగంపల్లిలో జరిగిన భూ వివాదంలో తల్లీకొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల వివరాల ప్రకారం.. గడ్డం ఆనందం బండలింగంపల్లిలో బంతుకు నర్సయ్య వద్ద ఎకరం భూమిని కొనుగోలు చేసి, తన భార్య పుష్పలత పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ క్రమంలో సదరు భూమి విషయంలో బంతుకు నర్సయ్య కొడుకు శ్రీనివాస్, మనవడు నరేశ్ తరచూ గొడవ పడేవారు. ఆదివారం తన కుమారులు జగన్, కర్ణాకర్‌తో పుష్పలత పొలం వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో బంతుకు శ్రీనివాస్, అతడి కుమారుడు నరేశ్ గడ్డపార, కొడవలితో వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పుష్పలతతోపాటు జగన్, కర్ణాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గడ్డం ఆనందం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

ఆర్ఎంపీలకు గుర్తింపునివ్వాలి

కోనరావుపేట, జనవరి 19: గ్రామాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ కల్పించి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆర్ఎంపీ అసోసియేషన్ మండలాధ్యక్షుడు తడుక శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్ఎంపీలు సమావేశం కాగా, ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సత్వర వైద్య సేవలను అందిస్తూ, ఉపాధి పొందుతున్న తమపై అర్హత లేదంటూ దాడులు చేయడం సరికాదన్నారు. ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందించాలన్నారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి ఐదరి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి ప్రభాకర్, సీనియర్ ఆర్ఎంపీలు బాలరాజు, దేవానందం, సత్యం, భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి

సినీనటుడు కోటేశ్వర్‌రావును సన్మానిస్తున్న సుధాకర్, సుమన్

సిరిసిల్ల టౌన్, జనవరి 19: తిరుమల ఎలక్ట్రానిక్స్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని సినీ నటుడు మానవ కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. తిరుమల ఎలక్ట్రానిక్స్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ కోటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. బంపర్ ప్రైజ్ విన్నర్ గొల్లపల్లి మచ్చేందర్‌కు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌తోపాటు పలువురు విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిరుమల ఎలక్ట్రానిక్స్ అధినేత పోకల సుధాకర్, పోకల సుమన్, రంగినేని ట్రస్ట్ చైర్మన్ రంగినేని మోహన్‌రావు, బజాజ్ ఫైనాన్స్ ఆర్ఎస్ఎం దుర్గాప్రసాద్, కటకం సత్తయ్య, కోటగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోచికుల ఆత్మగౌరవ భవనానికి కృషి

విప్ ఆది శ్రీనివాస్, ప్రతాప రామకృష్ణను సన్మానిస్తున్న నాయకులు

వేములవాడ, జనవరి 19: హైదరాబాద్‌లో మోచికుల ఆత్మగౌరవ భవనానికి ప్రభుత్వం తరపున తాను పూర్తిగా సహకరించి మద్దతు తెలుపుతానని